# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

బి.కె.జి/డైరెక్టర్ లోన్స్/2026-27 తేది : 08.06.2026.

## ముఖ్యమైన సర్క్యులరు

విషయము : బ్యాంకు పాలకవర్గ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులకు బ్యాంకు నుండి మంజూరు చేయబబడు ఋణములకు సంబంధించి మార్గదర్శకములను తెలియజేయుట గురించి.

సూచిక : 1. B.R Act 1949 (AACS) (Amendment) Act, 2020, dated 29.09.2020.
2. బ్యాంకు పాలకవర్గ తీర్మానము నెం. 33, తేది. 06.06.2026.

పై సూచిక 1 దాఖలా, కేంద్ర ప్రభుత్వము BR Act 1949 (AACS) నందు గల సెక్షన్ 20 ద్వారా బ్యాంకు పాలకవర్గ సభ్యులు మరియు వారి బంధువులకు ఎటువంటి ఋణములను బ్యాంకు నుండి మంజూరు చేయరాదని పేర్కొనుట జరిగినది.

పై సూచిక 2 దాఖలా, బ్యాంకు యొక్క పాలకవర్గ సభ్యులకు మరియు వారి బంధువులకు ఋణములను మంజూరు చేయు విషయమునకు సంబంధించి తీర్మానము నెం. 33 తేది. 06.06.2026 దాఖలా బ్యాంకు పాలసీను ఆమోదించుట జరిగినది. సదరు పాలసీ ప్రకారము పైన తెలుపబడిన BR Act 1949 (AACS) నందు గల సెక్షన్ 20ను అనుసరించి బ్యాంకు పాలకవర్గ సభ్యులకు మరియు వారి బంధువులకు ఎటువంటి ఋణములు (ఉదా : గోల్డ్ లోన్స్, క్రాప్ లోన్స్, టర్మ్ లోన్స్ మరియు యితర ఋణములు) మంజూరు చేయుటకు అవకాశము లేదు.

కావున, అందరు బ్రాంచి మేనేజర్లు, సూపరువైజర్లు మరియు డి.సి.పి.సి. అధికారులు సదరు విషయమును గమనించి బ్యాంకు పాలకవర్గ సభ్యులకు ఎటువంటి ఋణములను మంజూరు చేయరాదని ఆదేశించటమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు
అందరు బ్రాంచి హెడ్స్ మరియు సూపరువైజర్లు
" అందరు డి.సి.పి.సి. అధికారులకు
నకలు : అందరు ఎ.జి.యమ్.లకు, డి.జి.యమ్.లకు మరియు జి.యమ్.లకు
" బ్యాంకు పాలకవర్గ సభ్యులకు.